శ్రీరా

రామశతకము.

ఇది ముక్త్యాల ఆదిలక్ష్మమ్మచే

రచియింపబడి.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలలో

ముద్రించి ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు. 500 ప్రతులు.

1921.

శ్రీ

రామశతకము.

1 శ్రీకర యినవంశములో
రాక సుధాకరునిబోలి రాణించగ నీ
నామము ప్రస్తుతిజేయా
భీకర కోదండధార ప్రణతులు రామా॥

2 లోకంబులు నీకీర్తులు
వాకందున బలుకలేక వాణీశుండున్
రాకాది కళలు జేసెను
భూకాంతా చంద్రుడనగ పృధివిన రామా॥

3 నిక్కము మ్రొక్కెదనీకును
యెక్కువ దైవములు లేరు వెదకిన నాకూ
మక్కువ నీపైఁ జిక్కెను
తక్కువ నాకేమిగలదు దశరధరామా॥

4 నాయము నీవే నాకని
ఛాయను నీపదములాన భక్తియు మెపుడుగా
కూయని కూతలు గూయగ
మాయయ్యావు నీవుగలవు మహిలో రామా।

5 శ్రీమన్నారాయణ నీ
మోమెన్నడు గాంతునయ్య ముచ్చటలూరగ
రామన్నామాంకితమే
నేమరకను నామహృదయ మెనయగ రామా॥

6 దరహాసముఖ చంద్రికలూ
పురదిక్కులు దీప్తిజేయ భూతలమందూ
పురహారు విలువంచితివీ
సరసగుణాగ్రగణ్య నీవు చతురత రామా॥

7 ఆరామ సీమలన్నియు
గారాములుగాను జేయ ఘనశూరుడవై
క్రూరుల నందర దునుమగ
శ్రీరామ మధురవాక్యము చిరమయె రామా॥

8 నరగడు డోరగకిన్నర
సురవిద్యాధరులుగొల్వ సుగుణాంబుధియో
వరకల్యాణ గుణాంబుల
నరకేసరి భానువంశ నరపతిరామా॥

9 శ్రీరామ నీవెదిక్కని
పారాకులు వెల్పుచుంటి భద్రంబెసగన్
ధీరాకారుడ వేగమె
భారంబోనరంగదాల్చు భయహరరామా॥

10 ఆసిరిదేవితో నెప్పుడు
భాసిల్లుచు నుందువయ్య భక్తులమేలన్
దోసము జెందరు వారలు
నీసమముగ నెగడుచుంద్రు నిలపైరామా॥

11 నానా మణిహారంబులు
కానుకలుగ నొసగుచుండ కరములుజాచా
భూనాధులు మేలనగను
వానర వీరులునుగొల్వ వరమతిరామా॥

12 ఇనకుల భూషణమోయన
కనకకిరీటంబు శిరమునకనుపట్టగను
తనువులు మరచియు క్రొ భూషణములు
సనుకూల ధనంబు లొసగ నాడవె రామా॥

13 తాపస మందారాధర
భూపతి సింహంబుయనగ బుధనుతి తెంది
పాపాతిమిరం బుడుపను
దీపముగా వెలుగుదయ్య దిశలను రామా॥

14 సుఖసాగర మేవిడిచెదవొ
పదమున సిరిగంగ బుట్టి పావనమొసగన్
విధియే సుతుడాయెనుగా
మును మొదవరి దాసుతెపుడు మోతిత రామా॥

15 సీమాయు లజాండంబులు
నీమహిమలు జీవకోటి నిక్కముగాను
భూమిలో సర్వమునీవే
కామాంధులు తెలియలేరు ఘనమతి రామా।

16 ఒక్కడవు సృష్టికి పూర్వం
నక్కములజాడైన లేమిహాంకారమునకా
దిక్కులు బలికించగనూ
ఒక్కను వకమూయునీకు దిరముగ రామా॥

17 భవజలధి దాటతరమా
నవిరళముగ నీదుభక్తి నాత్మను లేమిక్
దివి భువిలోపల నేరిక
వివరింపగ నావయుంద్రు ములలో రామా!

18 భూపతి చంద్రహసనారా
తాపసులను బ్రోవదగిన దాతవునీవే
వేషణాగించను శత్రుల
నీపాటియు దొరకంగలరె నెమకిన రామా॥

19 భారతినాథుకు పూర్వము
నిరత తపములును జేసి దెలియక యున్న
మారుత వేషము దాల్చియు
దారిమగగ బలుకి లేదె దయతో రామా॥

20 సత్యసంధుడ ననుచును
సత్యానందంబుగాన యాడినమాటల్
రత్యాలంకారంబై
బత్యావేశంబుతోడ బలికెదరామా॥

21 సుగుణంబులు చేరికయై
భగవంతుడవనుచు పేరు బరగుచునుండన్
నగుణుడు సగుణుడనుచును
నిగమంబులు గానలేవు నిజముగ రామా॥

22 దబ్బరలు బలుకుచుండగ
తబ్బిబ్బులు గానరావె ధర్మాత్ములకు
నిబ్బరము నిజమనిదోప
నబ్బా శిక్షింతురేని నార్యులరామా।

23 చిరినగవులు మొలకెత్తగ
శరణాగతబిరుదుబూని చక్రముదాల్చి
శరినేలను బరుదెంచిన
సిరివర నను బ్రోవరాదె శీఘ్రము రామా॥

24 శ్యామలవర్ణము మెరయగ
కామితశుభలక్షణంబు కాంచనచేలం
హేమకిరీటము గ్రాలగ
భూమిజవామాంక ధారపూరిత రామా॥

25 సుందరమగు యాకారము
చందనమై పూతగలిగి చమకుచుండా
నందుని మందలు గాయుచు
బృందావనమున దిరుగవె పూర్వము రామా॥

26 మేఘశ్యామల వర్ణము
అఘవనిదృంభణంబు యసురులు బెదరగ
లాఘవమున విలునెత్తిన
మోఘంబై కూలెతాళ మొదళ్లలు రామా॥

27 అచ్చపు ముత్యపుసరులును
మెచ్చోటను దాగరోసి వెరచుచువచ్చి
యిచ్చును మిమ్మున మెచ్చుచు
చాచ్చెను మీకంఠమందు సాగసుకు రామా॥

28 వామాంకంబున సీతతో
హేమాసనమందు నెపుడు వేడుకలూరన్
శ్రీమంతుడ నీవనగను
కామితయర్థంబులొసగ ఘనుడవు రామా॥

29 బంధురమగు నీకీర్తియు
యిందుని తేజంబుబోలి విలసించుటచే
బృందారకులును బొగడుచు
వందనములు జేతురయ్య వాంఛలరామా॥

30 కస్తూరికి నిలయంబగు
నస్తోకచరిత్రముగల యానన ఎపుడూ
ప్రస్తుతిజేసెద కరములు
మస్తకమున నిడుకొనుచు మతమలరామా॥

31 రాజీవాక్షుడ వగుటను
రాజీవంబులను చేతరంజన గల్గన్
పూజించెడి వారికిని
జోలాభంబుగల్గు దిరముగ రామా॥

32 సత్యాలోకా నిలయము
సత్యానందంబుగాను నెగడుట కొరకై
సత్యావతారమెత్తిన
ముత్యాఫల భూషణుండ మురహర రామా॥

33 వికలకు పెన్నిధానము
సాధులకును యోగసిద్ధి సాంమ్రాజ్యమై
బాధింతువు యసురులను
వేదములో మూర్తియనగ వెలసియు రామా।

34 పరమాత్ముండవు నగుచును
సరుణార్కుని వంశమందు నలరుటచేతన్
నారములు పారగ దోలియు
వరములు నొసగంగనైనె వత్సలు రామా॥

35 కర్పూరము వెలిగించగ
నేర్పరచను నేమిలేక వెలిగినభంగిన్
నేర్పరి ఆత్మజ్ఞానికి
దర్పణవిశ్వంబుగాదె తలపున రామా॥

36 సారూప్యంబును గలుగును
నీరూపంబెపుడు జూచు నేర్పరులకునూ
ఘోరా సంసారాంధము
వారించను భానుడౌర వసుధను రామా॥

37 అసురులు బాధించుటచే
శశివరు ప్రార్థింపుచుండ చిరకాలముకున్ ॥
దశరథునకు జనియించియు
దశకంఠుని దునుమలేదె ధరలో రామా॥

38 కర్మంబులు జేసినను
మర్మంబులు వీడకుండు మానసమందున్
జన్మంబులు సార్థకమగు
ధర్మంబున గాడె నరులు దాగరు రామా॥

39 శేషాహికి భూషణమై
భాషానాధునికి సృష్టిభారం బొసగి
రోషముహరునకు యిచ్చియు
పోషణకార్యంబు నీవు బొందవె రామా॥

40 మువ్వురమూర్తుల మూలమ
యెవ్విధిగాలోకమంత వెలయించితివో
నవ్విధియేలయు హరుడన
క్రొవ్విన రక్కసుల దునుమగూడదు రామా॥

41 మృష్టాన్నంబులు బెట్టిన
యిష్టంబులు గాకనుండు హితములు లేమి
పిష్టంబు ప్రియులు బెట్టిన
కష్టంబులు గాకనుండు కలిమిన రామా॥

42 కలహంసల జీవనములు
వెలగలరత్నములుగానె యిలలోపలనూ
తెలివిగల నరులకెప్పుడు
ఫలములు హరిసేవగానె పార్థివ రామా॥

43 సార్మనుల మర్మములుగన
నిర్మలులకు నలవిగాదు విశదంబగుటన్
జన్మాలకు నమ్మ దగదు
కూర్మియువారి వెసనుండ గూడదె రామా॥

44 రక్షించిన రక్షించుట
లక్ష్యంబుగాను యనుమనచ్చుల కీర్త్యన్
దీక్షవహించిన వాడే
మోక్షంబు లొసగదగునని మ్రొక్కెద రామా॥

45 సక్రోధుండవు నగుచును
చక్రాయుధ ధారివగుచు శత్రుల మనుమన్
విక్రంబున బహుకులిషు
త్రిక్రమ పాక్రమును జేయు విన్యభిరామా॥

46 దీనాజన పోషకయుని
నానావిధములను గొల్వసలయుంచకనూ
శ్రీనాథగాపు మంటిని
భానుకుల తిలక రామ భద్రభిరామా॥

47 దాతవు భూతలమునకును
నేతవు సృష్టిక్రృతులందు నేర్పరివగుటన్
చాతుర్యమే మనందును
సీతానాథుండవైన చెల్లెను రామా॥

48 పాతక సంహారంబును
ఘాతకనిర్మూలనంబు గడుగొనిచేయం
తాతలు తండ్రులువీరలు
ఖ్యాతివహింస్త్రిరగదయ్య గ్రమతను రామా॥

49 దుష్టుల సాంగత్యంబును
కాష్టంబులనయ్యకంటె కఠనంబగునో
శిష్టులవిడుచుట మేలగు
స్రష్టాశరి జపముగలుగ సదమలరామా॥

50 ఎండలవానల కోర్చియు
కొండల తపములను జేసి కృసియించినను
బెండుబడిపోవుచుండూ
నండజవాహన తలంపు లబ్బక రామా॥

51 వృషకృతిజేసిన వారికి
నవకృతియే జేయుచుండ్రు నానాటికినీ
కపటుల మానస మిదియని
కృపజూచియు బ్రోవరాదె గుణనిధి రామా॥

52 ధన్యుడవు లోకమందున
నిన్నెవ్వరుగాన లేరు నిశ్చలమగుటన్
మెన్నో తపములు జేసియు
కన్నవారెవ్వరయ్య గాఢము రామా॥

53 అసురులబరిమార్చుటకై
విశదంబుగ లోకమందు వీరుడవౌచున్
పసితనమున విలువెత్తిన
దశరథరాముండు యనగతగియెను రామా॥

54 ఎచ్చట గననీమూర్తులు
విచ్చలవిడి వెలుగుచుండు విశ్వములోన
నచ్చపుసాత్త్విక గుణమున
మచ్చికతో జూడవలయు మతములరామా॥

55 అలయక సొలయక మదిలో
గెలచితివి యసురకోటి క్రీడయుబోలి
వలచితివి ధరణిజనున్
విలువిరిచియు జగతిలోన వెలయగ రామా॥

56 ప్రేమ[illegible] భుజియించితివి
యేమారు శబరి యొసగు నెంగిలి ఫలముల్
నీమంబున నిను గొలచిన
నేమంబగయంగ నీకు చెల్లదె రామా।

57 సత్యంబు రూపమును[illegible]
నిత్యంబుగ వెన్నెలవలె నెనయుచు నుందుర్
ప్రత్యయంబు జ్ఞానము
యత్యానందంబుతోడ యభయము రామా॥

58 తలపను యమృతమునకును
తెలిపెద చీకట వలెను తెలివియు లేకన్
ఫలియించును యజ్ఞానము
యలగుట నీవందుగా[illegible] యసురులరామా॥

59 పాదాబ్జంబును సోకిన
మోదముతో రాయియైన ముగుదయుగాదే
నీదాసదాసినైనను
రానుగదా నీదు కరుణ రవికులరామా॥

60 దేవా సృష్టిని నొసగించు
నివారణ చేయుమయ్యా నిఖిలాధినేతా
రావే సర్వము నీవని
సేవలు నే జేయుచుంటి చెలిమిని రామా।

61 అల్పున కర్థము గల్గిన
వేల్పులవార నేననుచు హెచ్చులుబల్కున్
నిల్పను శక్యముగాదూ
కూల్పను నీకన్న యెవరు గుణనిధిరామా॥

62 దండింతురు లోకంబుల
తిండింతయు లేక తిరుగు దీనుల నెల్లన్
వండింతురు ధనికుని కై
పండించిన పంటలెల్ల ఫలమని రామా।

63 ఈ క్షితిలోపల పాపుల
కాక్షేపణ లేదుగాని కామాంధము చే
యాక్షేపింతురు భక్తుల
పక్షము నీవుండగదవె పావనరామా॥

64 మరతురు యుపకారంబుల
చెరతురు సత్కులములందు చెడగులుబుట్టి
వరతురు యన్యాయస్తుల
గరతురు దుష్కృతము లెపుడ ఘనముని రామా॥

65 శ్రీలలన తులసిమాలకు
వాలాయముగాను నెలయు నావతీమున
వేలుపులం దొరయెక్కడ
యేలా జన్మించెనయ్యా యెరుగము రామా॥

66 కర్పూర ముగ్గులిడిన
దర్పణ సౌధంబులోన తల్పముమీదా
సర్పాంక శాయివగుచును
నేర్పుతో విశ్వంబునెల్ల నేలవె రామా॥

67 సరసను సౌమిత్రీయును
హరుషముగను ఛత్రమెత్తి యరిభీకరమై
వరసను భరతద్వయులు
మురియుచు వింజామరేయ ముద్దగు రామా॥

68 కలియుగమందున పురుషులు
చెలులకు యిష్టంబు దీర్ప జనియించుటచే
నలగియు జనకుల దూరక
కలుగున యున్న యుదకముల కగ్గిమియు రామా॥

69 చిత్రంబౌ నీమాయలు
నేత్రంబుల గానలేరు నేర్పరులైనన్
పత్రంబులు చదివినంతన
నాత్రంబున మిమ్ము జేర నరహామి రామా॥

70 శ్రీనిధి నీయవతారము
మానితగుణ చిత్రమెంత మతిలోపలనూ
పూని భజించెద గావవె
నీ నేర్పున నన్ను వేగ యినకుల రామా॥

71 పోషింతురు కాయంబుల
వేషంబులు వేయుటారు వేడుకమతులై
కాషాయంబులు గట్టక
దోషంబెటి హాశ్రమంబు దోపదె రామా॥

72 కుశలము స్వర్గంబనియును
పశువుల వధియించు యజ్ఞఫలదుని బట్టి
నసి పత్రంబుల దోతురు
రశికులు జీవవధ మానరాదటె రామా॥

73 నమ్మెదరు యాత్ర......
ఇమ్మ దురు పరుల ధనము లిచ్చలు దీర్ప
షామ్మందురు జనకాదుల
కొమ్మలపై యూస జేసి కొట్టరె రామా॥

74 కోదండరామచంద్రా
నీదండయునాకు గలిగె నిర్భయమయ్యె
పూదండల పూజించెద
శ్రీదండా వేగ రాదె శ్రితజన రామా॥

75 సరసిజ నయనంబులనూ
కరుణారస పూరితముగ గ్రాలుచునుండా
శరణంటిని బ్రోవగదే
నిరుపమ కళ్యాణగుణ నివసిత రామా॥

76 దీపముగాంచున తిమిరము
పాపులుగాంతురె సుజనుల ప్రాపకనెపుడూ
నాపగిది యాత్మవేత్తలు
ప్రాపంచము గానరంద్రు ప్రాజ్ఞత రామా॥

77 శరదిందాననహారా
యరిభీకర విక్రమంబు యసుకులు చెదరన్
పురహారనుత పాదంబులు
చిరకీర్తులుసీకుదగుర సీతా రామా॥

78 భద్రాద్రిపురమునందున
భద్రయశంబును గలిగియు భాసురముగనూ
క్షుద్రములు బాప రామా
భద్రావళియుంచితివిగ భయహార రామా॥

79 కారుణ్యంబుల ప్రోవును
శ్రీరాముని మూర్తియవుచు చెలగుచునుండన్
వేరేదైవం బేలని
నారాయణనిన్నునమ్మ నభయము రామా॥

80 మున్నీటిలోన మీనమై
సన్నుతులను శేయ నిగము సాధించుకునీ
పన్నగ యజునకి యొసగిన
వెన్నుండవు నీవగా దె యశధర రామా।

81 మందరగిరి మోసితివి
సింధువులో కూర్మమవుచు శీఘ్రంబుగనూ
సందేహ మొదల సురలకు
ముందుగ నమృతంబు నొసగు మోహిని రామా।

82 ధారుణి చాపగ జుట్టిగ
హిరుని హేమాక్షుదునిని విశదంబుగను
ధారుణిగావగ దాల్చిన
శూకరవరహాంబు నీవె సుందర రామా॥

83 ప్రహ్లాదుని కాపాడను
సహ్లాదముగాను హరియాకారమునన్
విహరించుచు కనకోదరు
మహి బాపిన హరివి నీవె మనలక రామా॥

84 శతముఖ తమ్ముడవవుచూ
క్షితిపయూదనుజులను జేసి శీఘ్రంబుగనూ
సుతలము బలి నేలించియు
నతివిక్రమ కాయమూత నలరవై రామా॥

85 క్షత్రియ ద్వేషియయగుచు
క్షాత్రియులందరిని బట్టి చండాడుచునూ
ధాత్రిన పరశూరామున
గాత్రము దాల్చితివిగాదె ఘనతర రామా॥

86 మాయామానుష విగ్రహ
చాయతో భాస్కరునిభంగి సభ్యులవనుమర్గ
న్యాయము పాలన జేయుచు
బాయక సంసారివైతి బ్రహ్మాభి రామా॥

87 బలవంతముతో మెలగను
బలరాముడ వనుచు పేరు బరగుచునుండర్గ
హలముచే ధరించుకొనియును
కలగితివి శత్రుకోటిని జయకర రామా॥

88 కష్టము బాపను దేవకి
యష్టమగర్భంబునందు నవతారంబై
దుష్టుని కంసుని ద్రుంచిన
కృష్ణుడవను నీవుగాదె గుణనిధి రామా॥

89 శుద్ధులు మానియు మనసత
బుద్ధియు దాల్పంగ నేల భూతలమందున్
హద్దులు దాటెను ధర్మము
లొద్గా బుద్ధావతార మొదలవె రామా॥

90 కలియుగ అంతంబునను
బలసిన తురగంబు నెక్కి పటుతరగతియు
నలగుచు శాస్త్రవసేవల
కలహంబున ద్రుంచనీవె కలికివి రామా॥

91 సురవరులును ప్రార్థించగ
సరయూనది తీరమందు సత్కులజాతు
నరవరు దశరథునకును
వరతనయుడవై పుట్టి వర్థిలె రామా॥

92 ఘనముగ విద్యలు నేర్చియు
మునిజన్నము గాచి వేగము గిదెను బ్రోచి
ననజునితో మిథిలకుజని
జనకజ గొని తెచ్చినట్టి చతురత రామా॥

93 భార్గవ రాముని గెలచియు
నిర్గళభుజ విక్రమంబు నెగడు చునుండగ
మార్గాయాసము దీరను
సర్గంబ నయోధ్యకు చనుసతితో రామా॥

94 జనకుడు పంపినవనముకు
ఘనతరమున వేగు దెంచి కాంతాంముసగ
వని తెను తమ్మునిగూడుక
దనజులవడి దునుమ ధైర్యతత్పర రామా॥

95 పాదుకలు భరతుకిచ్చియు
ఖేదముతో దశరథ దినక్రియలను జేసి
సాధించి యసురులను
కోదండము జూపి మృగము కొట్టవె రామా॥

౯౬ సీతను గోల్పడి వెదకుచు
వాలిన జటాయుగాంచి శబరినిగాంచి
వాతాత్మజుడును మ్రొక్కిన
ప్రీతిగలిగిన సుతుసఖ్యము ప్రియమాగు రామా।

౯౭ జానకిజాడయు గాంచియు
మానుగ హనుమంతుడు ప్రభు మానసమెచ్చిన్నక
వానరులందరి గూడుక
మీనాలయమును గట్టిన మేటివి రామా।

౯౮ లంకావాసుల దునిమియు
లంకేశుని సంహరించి రావణుగూల్చి
లంక విభీషణు కొసగియు
పంకజముఖి సీతగూడి పొంగవె రామా।

౯౯ సీతా సహాయోధ్యకు నేగియు
మాతల గురువులకు మ్రొక్కి మహిమలు మెరయ
ఖ్యాతిగ సభ పీఠంబున
నాతిగ సూనుడు వేడుక నుందవె రామా॥

100 దక్షిణాకరమును జూచియు
రక్షించెదననుచు ప్రజలు లక్ష్యముజూచి
దాక్షిణ్యముతోడ బలికియు
దీక్షవహించితివి గాదె దిక్పతి రామా॥

101 మంగళ నాదము జెలగగ
మంగళమని పాడుచుండ మహిళలు బాగడ
సంగీత మృదంగములను
నంగనలును నాడుచుండ నరయవె రామా!

102 ధారుణి నాయకుడగు మను
కారుణ్యము వెలయుగాను ఘనకట్నములా
ధారుణి సురులకు నొసగియు
పారస భక్ష్యాన్న తృప్తి సల్పవె రామా!

103 కర్పూర విడెములందియు
నర్పణజేయుంగ ధన సురాశిరదములకా
కాప్పవ భానుని బోలియు
నేప్పగ గృహాచారివగుచు నగడవె రామా॥

104 మణిదివ్వె లెలుగుచుండగ
మణి సౌధమునందు నిపుడు మానసమేగి
వనితామణితో జెందుచు
గణితింపని యశముతోడ గ్రాలవె రామా!

105 శ్రీరామ రామ రఘుకుల
మేనుసుస్థిరము పరాకు మేటిపరాకా
నారాయణ ప్రస్తుతిగని
నేరంబులు నెంచకీవు నేలవె రామా!

106 ముక్కాము లమరేశ్వరుఘుడు
ఎక్కువ తత్వజ్ఞయోగి నిశ్చలమయుడై
మక్కువ ఆదిలక్ష్మియు
మ్రొక్కను వరముండగావె మురయుచు రామా!

107 కాశ్మిన గోత్రము నాదియు
శాశ్వతముగ నిల్వగాను సాకారతమా
నాశీర్వదించి గావవె
ఈశ్వర మోక్షంబు లొలగుయిలపై రామా